తక్కువ ధరకు జనరిక్ మందులు

జమ్మిగడ్డ పీహెచ్‌సీలో జన ఔషధ దివస్ సందర్భంగా మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

కాప్రా, మార్చి 7 : జనరిక్ ఔషధాల వినియోగం ఉత్తమమని, అపోహలు విడనాడాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ పీహెచ్‌సీ లో జరిగిన ' జన ఔషధ దివస్ ' కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జనరిక్ ఔషధాలు ఉత్తమమైనవనీ, తక్కువ ధరకు మెడికల్ షాపుల్లో ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ఔషధాల వినియోగంపై అవగాహన పెరగాలన్నారు. ప్రతిఏటా జన ఔషధ దివస్ జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషసోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రమాదేవి, డాక్టర్ విజయరాణి, లక్ష్మీ నారాయణ పటేల్, కాసం మహిపాల్ రెడ్డి, కుమారస్వామి, రహీం పాల్గొన్నారు.

జనరిక్ ఔషధంపై అపోహలు వద్దు

మల్లాపూర్, మార్చి 7 : జనరిక్ మందులపై అపోహలు వద్దని పేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ జనరిక్ మందులు ఉపయోగపడతాయని కార్పొరేటర్ జే ప్రభుదాస్ అన్నారు. జన ఔషధ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ వార్డు కార్యాలయంలోనీ పల్లె దవాఖానలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ పల్లవి, ఏఎన్ఎం నాగు బాయ్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

ఉప్పల్, మార్చి 7 : చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జన్ ఔషధీ దివాస్ సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి డీఎంహెచ్‌ఓ చంద్రశేఖర్‌తో కలిసి ముఖ్య అతిథిగా కార్పొరేటర్, మాజీ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హాజరైనారు తక్కువ ధరకు జనరల్ మందులు మెడికల్‌షాప్‌లో లభిస్తాయని అన్నారు. ప్రతి ఏటా ఔషధీ దివస్ జరుపుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సౌశీల్య రాణి, కరుణ దేవి, కెమిస్ట్ సురేశ్, భోగా ప్రకాశ్, సూపర్‌వైజర్, పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల్లా కొండల్ రెడ్డి ,శ్యామ్, బంటి పాల్గొన్నారు.

మల్లాపూర్ : కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ప్రభుదాస్

ఉప్పల్ : సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ బన్నాల

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్, మార్చ్ 7 : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు ఫీడర్లలో తలెత్తిన సమస్యలను పరిష్కరించడానికి శనివారం మధ్యాహ్నం రెండు నుంచి ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ వేణుగోపాల్ తెలిపారు. సరస్వతి నగర్, శ్రీనగర్, విజయపురి నగర్, శ్రీ లక్ష్మి నగర్, ఉదయ నగర్, అశోక్ నగర్, ప్రశాంత్ నగర్, రాఘవేంద్ర నగర్, సాయి మారుతి నగర్, ఉదయలక్ష్మి నగర్, కేశవ్ నగర్, బృందావన్ కాలనీ, ఆకృతి టౌన్‌షిప్, సిద్ధార్థ స్కూల్ మెయిన్ రోడ్ పరిధి, ద్వారకనగర్ ఫేస్ 1, ఫేస్ 2, ఆంజనేయ నగర్, కేశవ్ నగర్, ఉదయ నగర్ కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదు.

కాప్రా, మార్చి 7 : సైనిక్ పురి సబ్ స్టేషన్ 11 కేవీ విజయపురి ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా సైనిక్ పురి పార్ట్ , విజయపురి, రుక్మిణి పురి పార్ట్ ప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సత్యనారాయణ తెలిపారు.

కీసర, మార్చి 7: దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో నేడు కరెంట్ కోత విధిస్తున్నామని కీసర విద్యుత్ ఏఈ మురళీకృష్ణ తెలిపారు. 11 కేవీ అంకిరెడ్డిపల్లి ఫీడర్ మరమ్మతులు ఉన్నందున మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు అంకిరెడ్డిపల్లి, శివాజీ నగర్, కీసరగుట్టరోడ్డు, కీసర సినిమా టాకీస్, మల్లికార్జుననగర్, వీఆర్ఆర్, లలిత వెంచర్, రిజిస్ట్రార్ కార్యాలయం, చంద్రగిరి కాలనీ, కీసర గ్రామంలోని అగ్రికల్చర్ ఏరియా, 11 కేవీ చీర్యాల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు కీసర సబ్‌స్టేషన్ పరిధిలోని కుందన్‌పల్లి, గోధుమకుంట, కుందన్‌పల్లి అగ్రికల్చర్, గోధుమకుంట అగ్రికల్చర్, సాయికాలనీ, వికలాంగుల కాలనీ, రామలింగేశ్వరకాలనీ, కుందన్ పల్లి తదితర ప్రాంతాల్లో విద్యుత్ కోత విధిస్తున్నామని ఏఈ తెలిపారు.

అభివృద్ధి పనులు

మల్లాపూర్ : ఉప్పల్ నియోజకవర్గంలో ప్రతి డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి రూ.15 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీశ్, మేనేజర్ సిరాజుద్దీన్, స్థానిక నాయకులు పద్మా రెడ్డి, యాదగిరిగౌడ్, ప్రభాకర్ రెడ్డి, ముత్యాలు, అంజయ్య, సోమిరెడ్డి, దశరథ్, బీఆర్ఎస్ నాయకులు తండా వాసు గౌడ్, పీఆర్ ప్రవీణ్, మన్నెం, సత్తిరెడ్డి, సంతోష్ యాదవ్, పరమేశ్ రెడ్డి, రాపోలు శ్రీనివాస్, ఉస్మాన్, రఘు, శీతల వీరస్వామి పాల్గొన్నారు.

వైద్యశిబిరాలు నిర్వహించడం హర్షణీయం

వెంకటాపురం డివిజన్ యాదమ్మ నగర్‌లో శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు

మల్కాజిగిరి : పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం హర్షణీయమని ప్రోగ్రాం డైరెక్టర్ శ్రీలత అన్నారు శుక్రవారం వెంకటాపురం డివిజన్, యాదమ్మ నగర్ లోని డాక్టర్ చంద్రకిరణ్ మెమోరియల్ హాల్లో ఉచిత వైద్య శిబిరం ఆశ్రిత కమ్యూనిటీ కేర్, జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్, రెయిన్ బో హోమ్స్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో నిర్వహించారు. రెయిన్ బో ఫౌండేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ప్రోగ్రాం డైరెక్టర్ శ్రీలత ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. డాక్టర్ అంబేద్కర్, గద్దర్ విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ప్రోగ్రాం డైరెక్టర్ శ్రీలత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. బీపీ, షుగర్ పరీక్షించి మందులు, భారత్ వికాస్ పరిషత్ వారు రక్త పరీక్షలు చేసి ఐరన్ టాబ్లెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రిత సంస్థ డైరెక్టర్ నాగరాజ, రెయిన్ బో ఫౌండేషన్ మేనేజర్ క్రాంతి కిరణ్, ఆశ్రిత కో – ఆర్డినేటర్ పర్వతాలు, శేఖర్, రామకృష్ణ, నగ్మా, శివమ్మ, విక్రం, జనహిత సేవా ట్రస్ట్ కోఆర్డినేటర్ నర్సింగ్ రావు, ఆర్.మధు, బి.స్వామి, బాల పీరు, వెంకట స్వామి, వడ్డేమాను రాము పాల్గొన్నారు.

185 మంది రైతులకు భూసార పరీక్ష కార్డులు పంపిణీ

శామీర్‌పేట : మూడుచింతలపల్లి మండలం ఆద్రాస్‌పల్లిలో రైతులకు లారస్ ల్యాబ్ – ఇక్రిశాట్ నిర్వహించిన భూసార పరీక్షల ఫలితాల కార్డులను ఇక్రిశాట్ శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజిత్ చౌదరి అందజేశారు. రసాయన ఎరువులకంటేసేంద్రియ ఎరువులు మేలని, భూ సారాన్ని బట్టి ఎలాంటి ఎరువులు, పంటలు వేసుకోవాలో సూచించినట్లు వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ విజయ రంగనాథ్, ఉద్యోగులు చేతనా నిమ్జే, లావణ్య, సుగుణ, రైతులు పాల్గొన్నారు.

మంత్రులు గురుకుల్‌ను సందర్శించాలి

ఘట్ కేసర్ : శిథిలావస్థలోకి చేరిన గురుకుల్ విద్యాలయాన్ని రాష్ట్ర మంత్రులు సందర్శించాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బాసాని యాదగిరియాదవ్ డిమాండ్ చేశారు. పూర్వవిద్యార్థి రాజరాజు ఉత్తరాలను ముఖ్య మంత్రి, మంత్రులకు స్పీడ్‌పోస్ట్ ద్వారా పంపించారు. కార్యక్రమంలో కంది ప్రేమ్ కుమార్, కొత్తకొండ వెంకటేశ్, సార శ్రీనివాస్, శివరామకృష్ణారెడ్డి, జి.శ్రీనివాస్, శ్యాం సుందర్, రమేశ్, ఓంకార్ పాల్గొన్నారు.

పరిశోధనలకు ప్రాధాన్యతనివ్వాలి

ఘట్ కేసర్ : ప్రతివిద్యార్థి పరిశోధనకు ప్రాధాన్యత ఇచ్చినప్పుడే నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టవచ్చని హోలీ ఫెయిత్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ డి.జితేందర్ రెడ్డి అన్నారు. స్కూల్ ఆవరణలో యంగ్ మాస్టర్‌మైండ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం సైన్స్ ఎక్స్‌పో జరిగింది. సునీత రెడ్డి మార్గదర్శకత్వంలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామంతపూర్ : ఇందిరానగర్‌లోని సెయింట్ పాల్స్ హైస్కూల్ లో శుక్రవారం టెక్ సైన్స్ ఫెయిర్ 2025 వైజ్ఞానిక ప్రదర్శనను మండల విద్యాధికారి ఆర్. రామారావు ప్రారంభించారు. ఎంఈఓ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సైన్స్, పరిశోధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో గంగ పుత్ర సంఘం అధ్యక్షుడు ధీటి మల్లయ్య, కరస్పాండెంట్ శర్మ పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం

పోచారం : రక్తదానం మరొకరికి ప్రాణదానమని అనురాగ్ యూనివర్సిటీ డీన్ విజయ కుమార్ అన్నారు. శుక్రవారం వెంకటాపురంలోని యూనివర్సిటీలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన డీన్ మాట్లాడుతూ.. అపోహలకు తావివ్వకుండా రక్తదానం చేయడం బాధ్యతగా గుర్తించాలని పేర్కొన్నారు.యునివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో – ఆర్డినేటర్ మల్లేశ్ మాట్లాడుతూ.. అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని తెలిపారు. ఆపదలో ఉన్న వక్తికి రక్తదానం చేయడం గొప్ప విషయమని డాక్టర్ రాజేశ్ పేర్కొన్నారు. శిబిరంలో 247 యూనిట్ల రక్తదానం చేయడం జరిగిందని నిర్వాహకులు వివరించారు. పోగ్రాం ఆఫీసర్ పురుషోత్తం, బాలకృష్ణ, కోటేశ్వరావు, నవీన్, విద్యాసాగర్, వలంటీర్లుపాల్గొన్నారు.

అహిల్య బాయి జయంతి

మేడ్చల్ : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (ఎంఆర్ఐఈటీ)లో అహిల్యబాయి హోల్కర్ జయంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఆర్ సీఈ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సనాతన ధర్మాన్ని పరిరక్షించడంలో హోల్కర్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు.

నక్క రోడ్డును కాపాడాలని వినతి

శామీర్‌పేట, మార్చి 7 : అలియాబాద్ – మజీద్‌పూర్ గ్రామాలకు వెళ్లే నక్క రోడ్డును కాపాడాలని మాజీ ఎంపీటీసీ సగ్గ శ్రీనివాస్‌యాదవ్ కోరారు. శుక్రవారం తాసీల్దార్ యాదగిరిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. అలియాబాద్ – మజీద్‌పూర్‌ను కలిపే నక్క రోడ్డును కొందరు కబ్జా చేసి గేటు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పాదచారులు, పశువుల కాపరులు, హెచ్‌బీఎల్, ఎంసీడీ, మజీద్‌పూర్‌లోని విత్తనాల కంపెనీలకు వెళ్లేందుకు ప్రజలు, కూలీలు ఈ రోడ్డునే ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. నక్క రోడ్డును కబ్జా చేయడంతో ప్రజలు, కూలీలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ నక్క రోడ్డును కబ్జా చేయకుండా కాపాడాలని కోరారు.

దోమల నిర్మూలనకు డ్రోన్ల వినియోగం

కాప్రా : కాప్రా డివిజన్లో దోమల ఉత్పత్తి పెరగకుండా చర్యలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ స్వర్ణ రాజు తెలిపారు. సాకేత్ కాలనీ సమీపంలోని పార్క్ రెసిడెన్సీ, గోకుల్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ సమీప ప్రాంతాల్లో ఎకరం లోని మురుగు గుంటలో లార్వా పెరగకుండా ఎల్బీ నగర్ జోన్ నుంచి ప్రత్యేకంగా డ్రోన్లను తెప్పించి రసాయనాలు పిచికారీ చేస్తున్నారు. కార్యక్రమాన్ని కార్పొరేటర్ స్వర్ణ రాజు శుక్రవారం ప్రారంభించారు. ఎంటామాలజీ సిబ్బంది చేపడుతున్న చర్యలకు డ్రోన్ల వినియోగం ఉపకరిస్తుందన్నారు. సిబ్బంది చేరుకోలేని మురుగు ప్రాంతాల్లో డ్రోన్లు ఉపయోగపడుతాయని కార్పొరేటర్ తెలిపారు. మురుగు గుంటల్లో మలేరియా నిర్మూలన బాల్స్ వేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజు, ఎంటామాలజీ అసిస్టెంట్ రమేశ్, సూపర్‌వైజర్ విష్ణుమోహన్, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

నాగారం ప్రభుత్వ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అతిథులు

మేడ్చల్ కలెక్టరేట్ : నాగారం జడ్పీహెచ్ఎస్‌లో మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అఖిల భారత ఉపాధ్యక్షులు జ్యోతి, హెచ్ఎంపీసీ రాములు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతి మాట్లాడుతూ.. మహిళకు ఆర్థిక స్వేచ్ఛ సమానత్వం ఉండాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా చాకలి ఐలమ్మ లాగా త్యాగాలు చేసిన మహిళలను గుర్తుచేసుకునే సందర్భమన్నారు. రాములు మాట్లాడుతూ .. మహిళలకు సమున్నత గౌరవాన్ని ఇవ్వాలన్నారు. మహిళా ఉపాధ్యాయులను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరవింద్ కుమార్, అజీజ్ పాషా, మాలోత్ నాయక్, పాండురంగ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు రాజలక్ష్మి, వనజ , ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కళావతి, రమా సత్యశ్రీ, సుమతి, కమల, విమల, సంధ్యారాణి, సరిత, పద్మ, గాయత్రి, భారతతీ లక్ష్మి, సంజయ్ రాణి , సంతోషమ్మ, శైలజ, వనిత, వలంటీర్స్ స్వప్న, శ్రీవిద్య అల్కా,శ్రావణి పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్ : మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు ఆధ్వర్యంలో కళాశాల మహిళా సాధికార విభాగం కో – ఆర్డినేటర్ డాక్టర్ స్వాతి అధ్యక్షతనలో మహిళా దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అడవిరాజు, డాక్టర్ వెంకట రెడ్డి, ఐక్యూసీ కో – ఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్ కుమార్, డాక్టర్ లలిత, డాక్టర్ సంగి శెట్టి శ్రీనివాస్, శైలజ, అహల్య పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

మల్కాజిగిరి, : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని వెస్ట్ మల్కాజిగిరి ఎస్ బీ ఐ బ్రాంచ్ మేనేజర్ సాయిలత అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఖాతాదారులు సన్మానించారు. కార్యక్రమంలో కిరణ్మయి ,దివ్య , ఏవీ స్వామి విజయ కనకదుర్గ అజీర్ సయ్యద్ పాల్గొన్నారు.

ఘట్ కేసర్ : రంగాల్లో రాణించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని హైకోర్టు న్యాయవాది కీర్తిఅనంత తెలిపారు. ఘనపూర్ లోని కేపీఆర్ఐటీ కళాశాలలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ఆర్సిషియం కంపెనీ బిజినెస్ పార్టనర్ సుజితారావు, వెరీటాస్ ప్రైమ్ ల్యాబ్స్ హెచ్ఆర్ రిధిమా, కేపీఆర్ఐటీ డైరెక్టర్ దివ్య రెడ్డి, ప్రొ.సుధీర్ ప్రేమ్ కుమార్, ప్రిన్సిపాల్ రవీంద్ర ఎక్లార్కార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనపూర్‌లోని కేపీఆర్ఐటీ కళాశాలలో...

నేరేడ్‌మెట్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ..

వెస్ట్ మల్కాజిగిరి ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్‌ను సన్మానిస్తున్న ఖాతాదారులు

టీచర్ లేక.. మూసిన అంగన్‌వాడీ కేంద్రం

మేడ్చల్ కలెక్టరేట్ : టీచర్, ఆయాలు లేక మూసిన అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్, ఆయాలను నియమించాలని నాగారం మున్సిపాలిటీ మాజీచైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. వికాస్ నగర్‌లోని కేంద్రం – 1ను మూడు నెలలుగా తీయకపోవడంతో శుక్రవారం మాజీ చైర్మన్ కేంద్రాన్ని పరిశీలించారు. టీచర్లు, ఆయాలను నియమించాలని కలెక్టర్‌కు విన్నవిస్తానన్నారు.

దేవుడి దీపంతో గుడిసె దగ్ధం

మేడ్చల్ : దేవుడి దీపంతో గుడిసె దగ్ధమైన ఘటన మేడ్చల్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. పూడూర్‌కు చెందిన దండ్ల బిక్షపతి ఓ ఖాళీ స్థలంలో గుడిసె వేసుకుని వడ్డెరి పనిచేసుకుంటూ కుటుంబంతో జీవిస్తున్నారు. శుక్రవారం దేవుడికి పూజచేసి దీపం వెలిగించి పనికి వెళ్లారు. మధ్యాహ్నం దీపం ప్రమాదవశాత్తు అంటుకోవడంతో అగ్నిప్రమాదం చోటు చేసుకున్నది. స్థానికుల సమాచారంతో కుటుంబీకులు అక్కడికి చేరుకోగా అప్పటికే గుడిసెలో ఉన్న బీరువా, సామగ్రి, వస్తువులు ఆహూతయ్యాయి.

PUBLIC NOTICE

It is hereby informed to the general public that I have entered into agreement of sale with Sri Dasiga Ramachandra Kiron to purchase open Plot No. 155, land admeasuring 276.70 Square yards or equivalant to 230.6 Square metres, forming part of Survey No. 186/8, situated at E.C.Nagar, Cherlapally Village, Kapra Mandal, Medchal-Malkajgiri District, bounded as NORTH: 12 Metre Road, SOUTH: Plot No. 156, EAST: Plot No. 154 and WEST: 06 Metre Road. It is pertinent to mention that originally the said property acquired by one Mr. R.Narsing Rao, died on 08-11-1992 intestate leaving behind his legal heirs i.e., Smt. Rudra Ahalya, Sri Rudra Amarnath Babu, Sri Rudra Harinath Babu and Smt. Rudra Chaitanya. Being successors of Late R.Narsing Rao, the said Smt. Rudra Ahalya and others supra have executed Regd. Sale Deed My vendor favour by receiving valid sale consideration and delivered possession with original title deeds etc.,

In this regard, if any person/persons/ financial institutions/bankers etc., having any right, title or claiming in any aspect over the above said property, please contact the undersigned with relevant original documents within (07) days from the date of publication, else I will go for further transaction execution of Registered Sale Deed, etc., in my favour or my nominee(s), after that no claims will be entertained, and same shall be treated as null and void.

Hence this publication.

K.RAVIKANTH Advocate
42-819, Opp. HDFC Bank, Moula-Ali, Hyderabad-040, **Phone: 9391047141.**
Date: 07-03-2025.

పీఈటీపై చర్యలు తీసుకోవాలి

కీసర, మార్చి 7 : ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినులమీద ఓ పీఈటీ ప్రతాపం చూపారు. ఆటలకు రావడం లేదన్న సాకుతో కరెంట్ వైర్‌తో చితకబాధిన ఘటన కీసరలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో నెలకొన్నది. పీఈటీ ఆనంద్ 8వ తరగతి విద్యార్థినులను చితకబాదడంతో వారికి భయంతో జ్వరం వచ్చింది. ఆరోగ్యం సరిగ్గా లేదన్న ఊరుకోకుండా ఇద్దరిని కొట్టాడని మీడియాతో మొరపెట్టుకున్నారు. ప్రణతి, నవ్యల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదకు గురి అయ్యారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి అందోళనకు దిగారు. వీపు, చేతుల మీద బాదడంతో వారికి గాయాలయ్యాయి. విషయాన్ని హెచ్ఎం , ఎంఈవో శశిధర్ దృష్టికి తీసుకెళ్లారు.

పీఈటీ సస్పెండ్..

మేడ్చల్ కలెక్టరేట్ / కీసర : విద్యార్థులను కొట్టిన పీఈటీని డీఈఓ సస్పెండ్ చేసింది. కీసర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థినులను పీఈటీ ఆనంద్ కొట్టారు. విచారణ చేపట్టిన డీఈఓ శుక్రవారం పీఈటీ ఆనంద్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కఠినంగా శిక్షించాలి

మల్కాజిగిరి, మార్చి 7: ఆశవర్కర్‌పై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని మల్కాజ్‌గిరి మండల సీఐటీయూకార్యదర్శి నర్సింగరావు అన్నారు. శుక్రవారం మల్కాజిగిరిలోని కార్యాలయంలో సమావేశం ఆయన మాట్లాడుతూ.. జగిత్యాల జిల్లా రాయికల్‌లో దళిత మహిళ, ఆశవర్కర్స్ శివరాత్రి రోజున జరిగింది దుర్మార్గమైన చర్య అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, మహిళలకు రక్షణ కల్పించాల ని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మల్కాజ్గిరి మండల నాయకులు కే యాదగిరి, ఎం. కృష్ణమ్మ, చిట్టి బాయ్ పాల్గొన్నారు.